
మద్రాస్ సినీ లేబొరేటరీ వారి
నరాంతకుడు
దర్శకత్వం: రామన్న * మాటలు-పాటలు: శ్రీశ్రీ * సంగీతం: పామర్తి

కథా సంగ్రహం

రత్నపురిరాజ్య మార్తాండ మహారాజు తన చిన్నభార్య చేసిన కుట్రవల్ల - లేకలేక పుట్టిన తన కుమార్తెకూ, పెద్ద భార్యకూ దూరమై, ఆ బెంగతోనే మంత్రికి రాజ్యం అప్పగించి పెద్ద మహారాణి - కుమార్తె తిరిగి ఏనాటికైనా వస్తే వారికి రాజ్యం అప్పగించమని చెప్పి మరణిస్తాడు. చిన్న రాణి ఊర్మిళ తన అన్న నందివర్మ మాటవిని రాజుకు చేసిన ద్రోహానికి అవమానం పాలయి భరించలేక విషం తిని చని పోతుంది. జైల్లో ఉన్న నందివర్మ మాత్రం తన స్నేహితునితో కలిసి, తప్పించుకుని పారిపోయి ఒక నాట్య రాణిని పట్టుకొని, దానినే దేవ తంటూ, అన్యంపున్యం ఎరగని ప్రజల్ని మోసగిస్తూ తాను మహర్షిగా నటిస్తూ ప్రజలనుండి ధనాన్ని దోస్తూ ఉంటాడు.

రాజ్యక్షేమం కోరి తన పసిబిడ్డతో బైటకి వచ్చేసిన మహారాణి దారిలో ఒక రౌడీ చేతుల్లో చిక్కుకుని తప్పించుకొనే సందర్భంలో తన కుమార్తెను పోగొట్టు కుంటుంది. పసితనంలోనే తప్పిపోయిన రాజకుమార్తె ఒక బౌద్ధ భిక్షువు చేతిలోపడి అల్లారు ముద్దుగా మంచి జ్ఞానినిగా పెరిగి పెద్దదై కుముదనే పేరుతో వర్ధిల్లుతూ ఉంటుంది. ఒక నాడు కుముద పులివాత పడబోయి దాని నుండి తప్పించుకుని మహా ప్రవాహంలో పడిపోయి విజయనే ఒక వీరునివల్ల రక్షించబడుతుంది. కుముద ప్రాణాల్ని రక్షించిన విజయునికి బౌద్ధ భిక్షువు తన ఆశ్రమంలో స్థాన మిస్తాడు. విజయుడు నందివర్మ చేసే అక్రమాలన్నీ భిక్షువుతో చెప్పి తన మాళవ దేశ ప్రజల్ని వాడి బారినుండి రక్షించడమే తన లక్ష్యమని చెప్తాడు. దానికి భిక్షువూ, కుముదా కూడా సహకరిస్తామని సమయంకోసం ఎదురు చూడాలని అంటారు. కుముదా విజయులలో ప్రేమ చిహ్నాలు పొడచూపుతాయి.

మహారాణి కుముదకోసం వెతికి వెతికి, ప్రాణం విసిగి, ఆత్మ హత్య చేసుకోబోతూ, విజయునివల్ల రక్షించబడుతుంది. విజయు డామెను తన ఆశ్రమానికి తీసుకొచ్చేస్తాడు. తల్లీ కూతుళ్లు ఒకరి నొకరు తెలుసుకోకుండానే ప్రేమతో అమ్మా అంటే, తల్లీ అంటూ రోజులు గడుపుతూ వుంటారు. ఒకనాడు విజయు - బౌద్ధభిక్షువూ కలిసి నందివర్మ మాయా మహర్షి అనీ, కన్నెదేవిగా పూజలందుకొంటున్నది

వాడి ప్రియురాలని ప్రజల్లో మార్పు తేడానికి ప్రయత్నిస్తూ, ఉపన్యాసా లిస్తారు. ఇదంతా కళ్ళారా చూచి, చెవులారా విన్న నందివర్మ భిక్షువుని చంపెయ్యమని తన మనుషుల్ని పంపుతాడు. ఆశ్రమాని కొచ్చి కుముదవల్ల మహారాణి సంగతి విన్న భిక్షువు మహారాణి దగ్గరకొచ్చి, ఆమె కథంతా విని, కుముద ఆమె కుమార్తె అని తెలుసుకొని ఆసంగతి మహారాణికి చెప్పి, కుముదని తీసుకొస్తానని చెప్పి తన ఆశ్రమానికి బయల్దేరుతాడు. కాని, ఇంతలోగా దారిలోనే నందివర్మ పంపిన మనుష్యులు భిక్షువుని కత్తితో పొడిచేస్తారు. ఆ దృశ్యాన్ని చూచిన మహారాణి భిక్షువు దగ్గరకి పరుగెత్తుకొచ్చి ఏడుస్తుంది. అదే సమయానికి విజయా – కుముదలు – ప్రజలు అంతా అక్కడికి చేరి గుమికూడి, మహారాణే భిక్షువుని చంపిందని ఆమెను నిర్దాక్షిణ్యంగా తూలనాడి ఆశ్రమంనుండి వెడలగొట్టేస్తారు.

ఇదంతా నందివర్మ మనుష్యులు దొంగచాటు నుండి చూసి, మహారాణిని పోల్చి, నందివర్మ కి విషయం చెపుతారు. నందివర్మ మాయమాటలతో మహారాణిని మోసగించి, ఆమెను చాతుర్యంగా తన మహాలుకి తెప్పించుకుంటాడు. ఆమెద్వారా కుముద రహస్యాన్ని కూడా తెలుసుకుంటాడు. మహర్షి రూపంలో ఉన్న నందివర్మను పోల్చుకోలేక తన విషయం, కుముద తన కూతురేనన్న విషయం అన్నీ బయటపెట్టేస్తుంది. దాంతో నందివర్మ కథ అడ్డంగా మార్చాలని కుట్రపన్నుతాడు. కుముదనికూడా తెప్పించడానికి ప్రయత్నంచేస్తాడు.

అయితే, నందివర్మ చెయ్యదలచుకున్న దేమిటి ?
కుముదని కూడా బంధించ గలడా ?
కుముదకి మహారాణే తన తల్లన్న విషయం తెలుస్తుందా ?
నందివర్మమీద కత్తికట్టిన విజయ ఏం చేస్తాడు ?
మహారాణి రత్నపురిని మళ్లీ పొందగలదా ?

మొదలగు విషయాలు – నరాంతకుడు చేసే " నరాంతక " కథలో వెండితెరమీద తెలుసుకొని ఆనందించండి.

*

పా ట లు

రచన : శ్రీ శ్రీ పాట–1 పాడినది : కోరస్

క్షీరసాగరమందు శ్రీలక్ష్మివలె నేడు
మా యింట వెలసింది మహాదేవి! ఇక
మా పంట పండించు యువరాణి!
భూమిాకు హృదయమే
ఆనంద సదనమై
పొంగింది పాల్కడలి అలవోలె
భువి నిండింది పసిపాప చిరునవ్వె.

రచన : శ్రీ శ్రీ పాట–2 పాడినది : రాణి, స్వర్ణలత, సునంద

నే నీ దీవి ఏలు రాణినే–నాకీ అవని వశ్యమాయెనే!
నన్నే కోరి కనుము స్వర్గసీమ! ఉల్లాసమైన కాలం వచ్చె!
పున్నాగరాగ మోహం తెచ్చె!
లోలోన పాడు మోదంలోనే – లోకం సాగునే!
మా గొప్ప వేటకాడ – మా ఊరి నీటుకాడ!
ఏమయ్యా బావయ్యా – ఒక్కమారు మాటాడ నేనే వచ్చా!!
పొగరెక్కి నేడే బావ! పులితోడ జగడమ్మాడే!
తగనట్టి ఆశచేత! నామిాదే కన్నువేసే!
విల్లే చేదాల్చమన్నా! వేటకే ప్రయాణమన్నా!
చూదామని కోరివచ్చానే – షోకుమిార!
ఏమయ్యా బావయ్యా – చోద్యంగా!
నీకే మన మ్మాయ వచ్చా!
మా మనసు మానవనుమా – పొగడుమా! నీ
మాయకథకీ హృదయమే – బలిసుమా!
కావియే విరిచేరు – శాకరా దిక నీవు!
ఆశపడు మూఢులకు – ఆనందమే!
దేవత యిదే చెలియ!
నీ ముదితయే తపసు!
నేడుకదా కావలయు
ప్రారంభమే! మా మనసు!!

రచన : శ్రీ శ్రీ పాట_3 పాడినది ఘంటసాల

శిశువే రేపటి మానిసి_నేటి శిశువే రేపటి మానిసి_మేటి।
గుణమే కలిగిన నడవడి। శిశువే।। తీయని తేనియమాటలలో అది
హాయిగ పెరుగును మంటిలో జాబిల్లి కళలే తెలిమల్లె విరులే।
చల్లగ వెలుగును కంటిలో—కడు సంతస మొసగును ఇంటికే।
పసలుమీరే పసిడి మేని మిసిమి యెంతో మెరసిపోయి।
ఈడుకు తోడై శీలం పెరిగి। శీలంతోనే జ్ఞానం వెలసి।
అందరి దీవెనలందునే। అతి సుందర రూపము పొందునే।
ఆరోగ్యంతో ఆయుష్యంతో విలసిల్లవే।
ఆనందాలూ అనురాగాలూ వెదజల్లవే।
నారీలోకపు తలమానికమై అలరారవే।
నాణ్యత చెందీ గణ్యతపొందీ నడయాడవే।
క్రమశిక్షతో స్థిరదీక్షతో చరియించవే।।

రచన : శ్రీ శ్రీ. పాట_4 పాడినది : జమునారాణి

ఆహా - నే నాడు నాటకం తళతళరా। మోజు
నీడలందం నటనంరా గిలిగిలిరా! అహ నే నాడు।।
ఏ రాజయినా నాయెదుట గిజగిజరా।... ...
నా అందాలె ఆనందలోకం - చూడ
కనువిందే కావించు భోగం - నిన్ను
ఆడించే యోగంరా పూజించే మోహంరా।
పాలించగా రమ్ము బావా। అహ నే నాడు।।
చేరి ఉందాము మేలైనచోట
నమ్ముకొనియుందు భాషింపవేల। ఇంక
రాగాల చెరలాడి - భేదాల విడనాడి -
పాడాలి నీచెంత పాట - అహ నే నాడు।

రచన : శ్రీశ్రీ పాట _ 5 పాడినది : జానకి

ఆడుమ చెలీ నీ వాడుమ సఖీ।
ఆనందనటనం ఆడుమ సఖీ।

పాడుకొనెనే చెలి - పాడుకొనెనే।
రమ్యమైన శిల్పలోక రాణిగ
అమరి పికలలన పదమే। పాడుకొనేనే।।
ఆగాలే నీవు ఆగాలే - విన
జాలనే కోతీ ఆగాలే -
మూయవే కన్ను మూయవే - గూబ
బావ చాలిక మూయవే। -
వాడిందే ముఖం వాడిందే
వాని మనసే వాడిందే।
వనజమా కన్మూసి।
మురియుము - మనసు
శిలయైపోయిందే।।
ఓ లేడి మాట ఓ లేడి। నీ
జోడు మరి యెవరే - ఓ లేడి।
వేరెవరే నిను లాలించేవారలు
విధిగా మాట వినాలే।। ఓ లేడి।

రచన : శ్రీ శ్రీ పాట-6 పాడినది : జమునారాణి కోరస్

దేవి మనమూగే - జీవముల కాచే।
సేవ నెరవేరు - పాప మిక తీరు।
యోగి కిదె శాంతి - దేవి ముఖకాంతి।
మాయావిషయాలు - జ్ఞానమనువారే।
బాధలు రావు - వచ్చిన చావు।
న్యాయం గొంతు నరకరా।
దేశవిరోధీ ఆశల తేలీ।
ప్రాణంతోను బ్రతకరా।
తలనుపడు నేరం।
తల్లి అధికారం।
ముగియు తమ భారం।
మోసమగు లోకం।

రచన : శ్రీ శ్రీ   పాట7   పాడినది ఘంటసాల, జానకి

మరల మరల యెద రహించు పరువమైన జీవితం !
మారి మారి వరలు మా రాగరస మిదో వరం ! !
ఆ... ...రాగరస మిదో వరం !
నిగనిగలా నేత్రములు గీతములు పాడు
ఆ... ...పాడు !
అపుడు మనసు పొంగిపొరలి అవశమయిపోవు !
తరు లవియే వింతగ నీ దర్శనమే కోరు చేరి
అడుగవలె అని యామె రహస్యమే ఊదు !
కాంత రహస్యమే-ఊదు !
రాగమయి నా సఖియే వెన్నెలపువు లేరు.
సాగివచ్చు మది విరియు గీతి పాడివేయు !
అల గీతి పాడివేయు.
తోటలలో పక్షి సుఖంకోరి సోలి తూలు !
కోపగించిఉన్న చెలిని చూచి చెంత వ్రాలు !

రచన : శ్రీ శ్రీ   పాట_8   పాడినది : సుశీల, కోరస్

లేదా గుణ మీ దేశాన ! ఏలో మౌనం లోకాన !
మేలైన జీవం - వాడే నిదేమో ! వేరేమి మార్గాలో !! లేదా !!
మీరెవరూ వినరాలేరో ! వింతబాలం వేగం మారేనో !
పాతాళ రాక్షసి ఒక మనిషా ! పాతక మూర్తియె పుత్రికయా !
దావాగ్ని మందు నా డెందమందు ! ఏలాగు సంతోషమో !
కాలము నీబలి కోరేనో ! చావక అన్యాయం సాగేనో !
వీరాధివీరుని వేసములో !
మోసపు బొమ్మకె మ్రొక్కెదమా !
దావాగ్ని మందు - నా డెందమందు
ఏలాగు సంతోషమో !! లేదా !!

★

నటీనటులు:

యం. ఆర్. రాధా, టి. ఆర్ మహాలింగం, అశోకన్, సి. వి. వి. పంతులు, షణ్ముగం, సేతుపతి సాయిరామన్, యం. వి. రాజమ్మ, ఇ. వి. సరోజ, కుచలకుమారి, మోహన.

నృత్యం: పద్మిని ప్రియదర్శిని, జెమిని చంద్రిక

నేపథ్య గాయకులు: ఘంటసాల, జానకి, హైమవతి, కమల, రాణి, స్వర్ణలత, సునంద, జమునారాణి, సుశీల.

మాటలు - పాటలు: శ్రీ శ్రీ సంగీతం: పామర్తి

డైలాగ్ డైరెక్షన్: యు. సరోజ ఎడిటింగ్: మాణిక్యం

డైరెక్షన్: **రామన్న**

★

టెక్నిషియన్స్:

సహాయం: కె. సాంబశివరావు
రికార్డింగ్, మాటలు: సుబ్బయ్య
అసిస్టెంట్స్: శేషాద్రి, సతీషన్
పాటల రికార్డింగ్: జీవా
దుస్తులఅలంకరణ: చెల్లయ్య, సి. కె. కణ్ణన్
మేకప్: హరిబాబు, గజపతి, రంగసామి, నవనీతం, మాణిక్యం, ధనఘోష్, యస్. డి. జయరామన్
సెట్టింగ్స్: సి. కుప్పుసామినాయుడు, కె. శ్రీనివాసన్ అండ్ నీలకంఠన్
స్టిల్స్: పీటర్ జాన్
స్టంట్స్: సారంగన్ అండ్ పార్టీ

స్టూడియో: వాహిని, విజయా అండ్ విక్రమ.

మద్రాస్ సినీ లేబరేటరీ సమర్పణ

— మహాలక్ష్మి రిలీజ్.

'స్వతంత్ర,' విజయవాడ-4